# ఫస్ట్ నైట్

## శ్రీరంగం ఎస్ఎస్

> సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ కంటే వేగంతో పేజీలు చదవసాగింది. పన్నెండు అధ్యాయాల పుస్తకంలో ఆరో అధ్యాయంలో వుండగా కూపేలో ట్రింగ్‌గ్‌గ్... అన్న శబ్దం. చదువుతున్న నాగరాణి ఒక్కసారి ఉలిక్కిపడింది.

ఆ నాగరాణి రైళ్ళలో ఎన్నోసార్లు ప్రయాణం చేసింది. కాని పెళ్ళయింతర్వాత ఆమె మొదటిసారి భర్తతో వెళుతూంది అత్తవారింటికి.

పెళ్ళికి తురుముకున్న పువ్వులు వాడలేదు.

పారాణి ఆరలేదు.

చీర నలగలేదు.

సిగ్గులు బుగ్గను వీడలేదు. అంత కొత్త పెళ్ళికూతురు ఆమె.

ఆరోజు కంపార్ట్‌మెంట్‌లో జనం ఎక్కువగా లేరు.

కూపేలో అయితే ఆమె, ఆమెభర్త సాగర్ ఇద్దరే వున్నారు. ట్రైనులో ఎక్కుతూ సాగర్ — కొన్ని పొట్లాలు కొని తెచ్చేడు.

సంచినిండా పూలు తీసుకున్నాడు.

కూపేని ఓసారి బట్టతో తుడిచి బెర్త్‌మీద పూలు చిలకరించాడు. అగరువొత్తులు స్టాండ్‌కి గుచ్చి సీటుమీద పెట్టాడు. పొట్లం విప్పి ఒక పళ్ళెంలో పోశాడు. అందులో రెండు కిళ్ళీలు, అరటిపండ్లు, ఆపిల్ పండ్లు, ద్రాక్షపండ్లతో నింపాడు. అంతా అయింతర్వాత అలసిపోయి — నాగరాణితో "సరిగ్గా తొమ్మిదిగంటలకు నన్నులేపు. అప్పటిదాకా ఈ పుస్తకం చదువుతూండు" అంటూ 'ఫస్ట్‌నైట్' అన్న పుస్తకాన్ని అందించేడు.

అందులో మొదటిరాత్రి ఎలా జరపాలో — భార్యాభర్తలమధ్య ఏం జరుగుతుందో విపులంగా రాసి వుంది. పెళ్ళికూతురు గదిలోకి వెళ్ళి తలుపులు మూతబడ్డప్పటినుంచి తిరిగి తలుపులు జరిగేదాకా ఏవేం జరగాలో విపులంగా వర్ణించబడ్డాయి అందులో.

సాగర్ కూపేని బెడ్‌రూంలా అలంకరిస్తున్నప్పటినుంచి, అతని ఉద్దేశాన్ని గ్రహించి సిగ్గుపడిపోయింది నాగరాణి. ఒకమూల ఒదిగి కూర్చుని అతని చేష్టల్ని క్రీగంటి చూపులతో చూస్తూంది. అతనితో పని పంచుకోవాలంటే సిగ్గుగా వుంది. అందుకే లేవలేకపోయింది కూర్చున్న చోటునుంచి.

అతను కూపేని సర్దుతూ "నాగూ! ఇలాంటి అదృష్టం అందరికీ రాదు. వచ్చినా అది ఎవరో ఒకరి అండదండలనుంచే. మనలాంటి ఎవరూ లేనివాళ్ళను ఆ భగవంతుడే చూసుకుంటాడు. ఆ దేముడే మనకు ఇచ్చాడు బోట్‌లా కదిలే ఈ బెడ్‌రూంలో ఫస్ట్‌నైట్‌ని.

అది నిజమే అనిపించింది నాగరాణికి.

తను నిజంగా అదృష్టవంతురాలు.

తన తోబుట్టువులు ఇద్దరికీ ఇలాంటి ముచ్చటే జరుగలేదు. అసలు పెళ్ళే తన తోబుట్టువులకి జరుగలేదు. వాళ్ళు ఇంట్లోంచి లేచిపోయి అన్నీ అయింతర్వాత చివరికి పెళ్ళి అయింది. కాని తనకి — అన్నీ సక్రమంగా జరిగేయి.

పెద్దల సమక్షంలో — అందరిముందూ, వేదమంత్రాలతో తాళి కట్టించుకుంది.

ఆ తాళికూడా మామూలు తాళికాదు. జ్రరిపోతంత వలమైన తాళి.

తన తల్లి ప్రత్యేకంగా చేయించింది. దాన్ని చేయిస్తే "ఒరేయ్ నాగూ! నీ చెల్లెళ్ళ మంగళసూత్రాల బంగారాన్ని నీ దానిలో కలిపేసేను. దీన్ని నీ ప్రాణంలా చూసుకో. ఆడదానికి అన్నితనాలనూ ఇచ్చేది ఈ మాంగల్యమే. ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ నీ మెళ్ళోంచి తీసేయొద్దు. తెగిపోనియ్యొద్దు. నీ భర్తకంటే దీన్ని అపురూపంగా చూసుకో. ఇది నీమీద సర్వ అధికారాలను నీ భర్తకు ఇస్తుంది"

తలూపింది నాగరాణి.

అద్దం ముందర నిలబడి పదేపదే చూసుకుంది.

తనమీది సర్వ అధికారాలు ఈ మాంగల్యం కట్టిన అతనివి.

అంటే—

అతను ఏం చేసినా తను సంతోషపడాలి.

స్పందించాలి.

ఆరాధించాలి.

నునుసిగ్గు అలలు హృదయాన్ని తాకుతుంటే ఓరచూపులతో, భర్త చేసే చేష్టలకు పరవశిస్తూ చూడసాగింది.

ఉప్పొంగసాగింది. సాయంత్రం ఆరు గంటలనుంచి కదులుతున్న రైలులో ఆ కూపేని రెండు గంటలు శ్రమించి అందంగా అలంకరించేడు. ఎనిమిది గంటల ప్రాంతంలో అలసిపోయిన సాగర్ నాగరాణికి పుస్తకాన్ని అందించి "నువ్వు చదువుతూండు. నేను ఒక గంట నిద్రపోతాను. ఒకవేళ సరిగ్గా తొమ్మిది గంటలకు నిద్ర లేవకపోతే నన్ను లేపు" అంటూ పడుకున్నాడు.

"ఒక గంట చాలు అలుపు పోగొట్టేందుకు. ఆటు తర్వాత రాత్రంతా..." అనుకుంటూ ఉల్లాసంతో పడుకున్నాడు సాగర్.

భర్త కళ్ళుమూసుకోగానే పుస్తకాన్ని తెరిచింది నాగరాణి. మొదటి పేజీ చదవడానికే సిగ్గుపడింది. ఆటు తర్వాత సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కంటే వేగంతో పేజీలు చదవసాగింది.

పన్నెండు అధ్యాయాల పుస్తకంలో ఆరో అధ్యాయంలో వుండగా కూపేలో ట్రింగ్‌గ్‌గ్... అన్న శబ్దం. చదువుతున్న నాగరాణి ఒక్కసారి ఉలిక్కిపడింది.

తల ఎత్తి చూస్తే తన ఎదుటి సీటుమీద అలారం ఆగకుండా మోగుతూంది. టైము చూసింది. సరిగ్గా తొమ్మిది అయింది. తన భర్త ఈరోజు రాత్రి ఎలాంటి ఛాన్స్ తీసుకోదలచుకోలేదు. అందుకే అలారంకూడా పెట్టుకున్నాడు.

ఈ అలారమేగాని మ్రోగకపోతే మరో గంటదాకా తనకు సమయం తెలిసేదేకాదు.

అలారం శబ్దానికి కళ్ళు తెరచేడు.

ఫస్ట్‌నైట్ పుస్తకం చేతిలో వున్న నాగరాణిని చూస్తూ "ఇంకెందుకు ఆ పుస్తకం పక్కకు పెట్టి తయారవు?" అన్నాడు.

గుంభనంగా వున్న ఆ మాట అర్థం కాలేదు నాగరాణికి.

నవ్వుతూ, "బాత్‌రూంలోకి వెళ్ళి ముఖం కడుక్కురా" అన్నాడు.

టవల్ తీసుకుని బాత్‌రూమ్‌వైపు వెళ్ళింది.

కంపార్ట్‌మెంట్ మొత్తానికి అయిదారుగురుకంటే ఎక్కువలేరు. ముఖం కడుక్కుని కూపేలోకి వచ్చింది.



సాగర్ ఆమెకు అద్దాన్నీ, పౌడర్నీ అందించేడు. ఆమె అద్దాన్ని సీటుమీద వుంచి ముఖం చూసుకుంటూ పౌడరు రాసుకుంది. తిలకం దిద్దుకున్న తర్వాత తన స్వహస్తాలతో గుచ్చిన దండను ఆమె తలలో తురిమాడు.

ఆమెమీద పన్నీరు జల్లి "నువ్వు రెడీ, నేను రెడీ అవుతాను" అంటూ బయటికి వెళ్ళబోతున్న సాగర్ కాళ్ళకి ఒక సంచీ తగిలింది.

తూలబోతూ బెర్త్ పట్టుకుని నిలదొక్కుకుని "ఈ సంచీ ఏమిటి?" అన్నాడు.

"అమ్మ పసుపుకొమ్ములు ఇచ్చింది"

"ఎందుకు?"

"పసుపు పచ్చదనానికి, శుభానికి ప్రతీక అట. అవి ఇంట్లో ఎంత వుంటే అంత మంచిదట"

"ఇది తోవలో ఎందుకు" అంటూ సంచీ సీటు క్రిందకి తోయబోయాడు. తొందర్లో వున్నాడేమో సంచీ వొలికింది. పసుపుకొమ్ములు అన్నీ కిందపడ్డాయి.

అవి ఎత్తుతూ సమయాన్ని పాడుచేసుకోవడం ఇష్టంలేని సాగర్ "తర్వాత చూసుకుందాం వీటి సంగతి" అంటూ టవల్ తీసుకుని కూపేలోంచి వెళ్ళబోతూ "తలుపేసుకో" అన్నాడు.

అతను చెప్పినట్టుగా తలుపేసింది నాగరాణి.

ఒంటరిగా కూర్చుని ఫస్ట్‌నైట్ అన్న పుస్తకంలో నా ఏడో అధ్యాయాన్ని తెరచింది.

ఆమె ఒకపేజీ చదివిందో లేదో తలుపుమీద శబ్దం అయింది. కూపే తలుపు గడియతీసి "అప్పుడే వచ్చేశారేంటి?" అనబోయింది. కాని ఆ మాటలు ఆమె నోటివెంబడి రాలేదు.

అలానే నిలబడిపోయింది.

గుమ్మంలో ఒక మీసాల అగంతకుడు. కరుకుగా వుండేందుకు మీసాలు, జులపాలు పెంచినా అతవి ముఖంలో సౌమ్యం కవిపిస్తూంది.

ఆ వచ్చిన అతను కూడా శోభనం గదిలా వున్న ఆ కూపేనీ— సింగారించుకుని ఫస్ట్‌నైట్ చదువుతూ సువాసనలు వెదజల్లుతూ, భర్తగురించే ఎదురు చూస్తున్న ఆమెనీ చూస్తూ "బెడ్‌రూంకంటే బాగా సింగారించేసేవే. మొదటి నైటా నీకు?" అంటూ నవ్వుతూ అడిగాడు.

నాగరాణికి ఒకవైపు ఇంకొకరు తమ భార్యాభర్తల గదిని చూసేడనే సిగ్గు, మరోవైపు అతడి చొరవకి భయం రెండూ ఒకేసారి కలిగేయి.

ఒక్కసారి వెనక్కి జరిగి "ఎవరు నువ్వు" అంది కంగారుగా.

"నేను నేనే" అంటూ అతను ముందుకు వచ్చేడు.

"ఏంకావాలి నీకు" అంది గొంతుక తడి ఆరిపోతూంటే.

అతను ఒక్కసారిగా గదంతా చూసి "ఈ పూలూ ఈ పెర్‌ఫ్యూమూ, ఈ బెడ్, పళ్ళు, తమలపాకులూ, నీ కన్యత్వం— అన్నీ నువ్వే వుంచుకో— ఒక్కటితప్ప" అన్నాడు మరో రెండడుగులు ఆమెవైపు వేస్తూ.

"అతను లేడు— లేడు" అంది భర్తను స్మరించుకుంటూ.

అతను లేడు. రాడు... బాత్‌రూంలోకి అతను వెళితే నేనే బయటినుంచి గొళ్ళెం పెట్టేశాను. నాకు కావలసింది ఇచ్చేయ్ . తొందరగా వెళ్ళిపోతాను.

"నీకు ఏం కావాలి?"

అతను రెండు అడుగులు ఫాస్ట్‌గా ముందుకు వేశాడు. ఆమె మెడలోని మాంగల్యంమీద చేయి వుంచి "చాలా మంచిదే చేయించుకున్నావే ఇది" అన్నాడు.

నాగరాణి ఒక అడుగు వెనక్కి జరిగేందుకు ప్రయత్నించింది.

అప్పటికే కిటికీ దగ్గరికి వచ్చేయడంవించి— ఇక వెనక్కి జరగలేకపోయింది.

"నీకు ఏం కావాలంటే అది తీసుకో. దీన్ని మాత్రం అడగకు. కొత్తగా పెళ్ళయినదాన్ని. మెళ్ళోంచి దీన్ని తీసేయడం శుభంకాదు"

నాకు ఇదే కావాలి. అంటూ మెళ్ళోని మంగళసూత్రాన్ని పట్టుకుని గట్టిగా లాగాడు.

అతని చేతిలోకి వచ్చేసింది మంగళసూత్రం.

మంగళసూత్రం అతని చేతిలోకి రాగానే నాగరాణికి ఒక్కసారిగా తల్లి మాటలు జ్ఞప్తికి వచ్చాయి. "ఆడదానికి అతి ముఖ్యం మంగళసూత్రం. దాన్ని కాపాడుకునేందుకు ఏం అయినా చేయాలమ్మా" అన్న మాటలు.

వద్దు. వద్దు. నా మాంగల్యాన్ని తీసుకోకు" అంటూ అతని రెండు చేతులూ పట్టుకుంది. కళ్ళనిండా నీళ్ళు తెచ్చుకుంది.

అంతే అతను కరిగిపోయాడు. నాగరాణిలో అతనికి కనిపించింది ఆమె బంగారంమీద వ్యామోహం కాదు. ఒక అశుభంమీద వాపోత. ఈమె మాంగల్యం దూరం చేసే అర్హత తనకు లేదు. ఎలా అయినా ఈమె పచ్చదనం కాపాడాలి అని అనుకుంటుంటే అతనికి కాళ్ళకింద గుచ్చుకుంటున్న పసుపుకొమ్ములు కనిపించేయి.

నీ మాంగల్యం నీకు ఇచ్చేస్తాను. అంటూ నాగరాణి చేతులు విదిల్చి నేలమీద ఉన్న పసుపుకొమ్మను అందుకున్నాడు బెర్త్‌కు వేళ్ళాడుతున్న దండను ఒకదాన్ని లాగి అందులోని పూలన్నీ తీసేసాడు. ఆ తాడుకు పసుపుకొమ్మని బిగించి ఇంద అంటూ నాగరాణికి ఏం జరుగుతుందో తెలిసేలోపలే మెళ్ళో కట్టేసి తగ్గుతున్న ట్రెయిన్ స్పీడును గమనించిన అతను కళ్ళు మూసుకుని తెరిచేలోగా కంపార్ట్‌మెంట్ తలుపుతీసి దిగిపోయాడు.

నాగరాణికి ట్రెయిన్ ఆగడం హెల్ప్ అని సాగర్ అరచిన అరుపులకి బాత్‌రూం తలుపు ఎవరో తెరవడం — అతను కూపేలోకి వచ్చి ప్రాన్పడి వున్న నాగరాణిని చూడడం — అలజడితో "నాగరాణీ ఏమయింది" అవడం ఏమీ నాగరాణి ఎరగదు.

రెండుసార్లు అతను ఆమెని కుదిపిన తర్వాత ఆమె సాగర్‌ని చూసింది.

"అత్యాచారం జరిగిందా?" అన్నాడు భయంగా

"చాలా పెద్ద అపచారం జరిగిందండీ"

"ఆ! వాడు నీమీద... నిన్ను బలాత్కరించేడా?



## ఎలా రక్షించాలి

"నీళ్ళలో ఓ మనిషి పడినప్పుడు ఎలా రక్షించాలి?" అడిగాడు మాస్టారు.

"ముందు మనిషిని నీళ్ళలోంచి తీయాలి! తర్వాత మనిషిలోంచి నీళ్ళు బయటకు తీయాలి!" బదులిచ్చింది దీప్తి.

*

## క్షేమంగా

మొదటిసారి విమానమెక్కిన రేవంత్ పైలట్ దగ్గరకు వెళ్ళి "నన్ను క్షేమంగా కిందకు తీసికెడ్తారు కదా?" అని అడిగాడు.

"తప్పకుండా.... ఇంతవరకూ ఏ ఒక్కర్నీ పైన వదిలేసి వెళ్ళలేదు!" గడుసుగా బదులిచ్చాడు పైలట్.

—జోకర్ (హైదరాబాద్)



విందే

దివ్యభారతి మీద గోవిందాకి ఎందుక్కోపమొచ్చిందో .ఏమో కానీ, ఆమె ముందే కరిష్మ కళ్ళూ, ముక్కూ, డాన్స్ గురించి పొగిడాడుట. దివ్య ఉడుక్కోవాలని కాబోలు!? ఉడుక్కున్న దివ్య అంతటితో ఊరుకుందా? ఒక అర్ధరాత్రి అర్ధరాత్రి బయల్దేరి డబ్బింగ్ థియేటర్‌కి వెళ్ళి, సరాసరి గోవిందా వాళ్ళోకెళ్ళి కూర్చుని 'యిది'గా కబుర్లాడేసింది. అంతే! మాసిన వాళ్ళపని 'గోవిందే'!.

— ఆర్కీ.





## పురుడు

''అక్కకు ఆస్తిలో వాటా ఇవ్వటానికి వీల్లేదు'' అన్నారు నలుగురు అన్నదమ్ములూ ఒకేసారి.

''ఎందుకని?'' అంది తాపీగా తల్లి.

''పెళ్ళి చేసేరు, పురుళ్ళు పోసేరు. బోలెడంత ఖర్చు. ఇంకా ఏమిస్తాము'' అన్నాడు పెద్దకొడుకు గుండెమీద చెయ్యి వేసుకొని–

''సరే నీకు కూడా పెళ్ళి చేస్తాము నీవూ పురిటికి వస్తే పురుడు పొయ్యనా'' అంది తల్లి తాపీగా.

–ఎస్.ఎస్.ఆర్.మణి (పాలకొండ)

'' అన్నాడు ఆవేశంతో ఊగిపోతూ.

''లేదు. కాని అంతకంటే ఎక్కువ....'' అని మెడ చూపెడుతూ కంట నీరుపెట్టుకుంది.

సాగర్ నాగరాణి మెడ చూశాడు.

అక్కడ బంగారపు మంగళసూత్రం లేదు.

''వాడు'' అన్నాడు.

''తెంపేసేడండీ'' అంది బాధగా.

''హమ్మయ్య'' అనుకుంటూ తేలికగా ఊపిరి పీల్చేడు సాగర్.

అటు తర్వాత ''బంగారం పోతేపోయింది అదృష్టం వుంటే అదే దొరుకుతుంది. నిన్నుమటుకు వాడు ఏమీ చేయకుండా వదిలిపెట్టాడు అంతేచాలు'' అన్నాడు. అతని కళ్ళలో తన మొదటి రాత్రి. వర్జిన రాత్రి చెక్కు చెదరకుండా వుంది. తను దాన్ని అనుభవించాలి. ఆరాటం ఆసహనానికి నాంది పలుకుతుంటే, కుదుపుతో ఆరంభం అయిన ట్రెయిన్ తన రాత్రికి సిగ్నల్ ఇచ్చింది–అన్న భావనతో కూపే తలుపు మూయబోయాడు.

''ఆగండి'' నాగరాణి కంఠం ఖంగుమంది.

రోమాలు నిక్కబొడిచే ఆమె కంఠం అతని చర్యని ఆపగలిగింది.

''నాగూ నీ మనస్సు నేను అర్థం చేసుకోగలను. కాని పోయింది డబ్బుకాని మరొకటి కాదుగా. అందుకే హాయిగా అది ఎంజాయ్ చేసుకుని తీరికగా పోయినదాన్ని గురించి ఆలోచిద్దాం'' నిరసంగా నవ్వింది నాగరాణి.

ఆమెకు తల్లిమాటలే చెవిలో వినపడుతుంటే సాగర్‌తో ''మీరు మొదట నాకు మంగళసూత్రం కట్టేరు. అలా సర్వాధికారాలు నామీద సంపాదించుకున్నారు. కాని దాన్ని తెంపి అతను ఈ పసుపుకొమ్ముకట్టి పారిపోయాడు. నాకు మంగళసూత్రం రెండుసార్లు కట్టబడింది. ఇప్పుడు నామీద ఎవరికి అధికారం వుందో తేలాలి. అప్పటివరకూ మీరు ఈ తలుపవతలే'' అంటూ తలగడా దుప్పటి తీసి కూపే బయటకు విసురుతూ దృఢంగా పలికింది నాగరాణి.

ఆ మాటలు విన్న సాగర్ అవాక్కయిపోయేడు.

తర్వాత–

చెట్టంత మొగుడు కళ్ళ ముందర వుండగా మంగళసూత్రం అంటూ వాపోయే మూర్ఖత్వం–

ఇరవై ఏళ్ళ మూర్ఖత్వం.

ఈమెతో రేపటి సంసారం ఇవాళనుంచే భయంకరంగా కనిపించసాగింది సాగర్‌కి–

అంకితం–

కట్టుబొట్లను మూర్ఖంగా అనుసరిస్తూ జీవితాన్ని దుర్భరం చేసుకోనివాళ్ళకు–

✱


